BHARATH SAMACHAR DIGITAL

31, జనవరి 2026, శనివారం భారత్ సమాచార్

కర్నూల్‌లో పింఛన్ల పంపిణీ



భారత్ సమాచార్, కర్నూల్ జిల్లా: సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం కర్నూలు నగరంలోని 42వ వార్డులో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు యాదవ్, 42వ వార్డు ఇంచార్జి తిమ్మారెడ్డి పాల్గొన్నారు. స్థానిక సచివాలయం సిబ్బందితో కలిసి అర్హులైన లబ్ధిదారులకు వృద్ధాప్య, వికలాంగ, వితంతు తదితర పింఛన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు.

© 2026 Bharath Samachar